RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి216 పేజీలు 04 శుక్రవారం23జనవరి2026



## తెలంగాణలో పెట్టుబడులు

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలమైన సదుపాయాలను సీఎం రేవంత్ రెడ్డివారికి వివరించారు. నెదర్లాండ్స్‌కు చెందిన యూపీసీ రిన్యూవబుల్స్ గ్రూప్, వోల్ట్ డేటా సెంటర్స్ కలిసి యూపీసీ వోల్ట్ సంస్థగా ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఈ సంస్థ భారత్ ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల సామర్థ్యంతో ఏఐకు అనుకూలమైన డేటా సెంటర్ నెలకొల్పనుంది. ఈ ప్రాజెక్టుకు ఐదేళ్లలో రూ.5,000 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ డేటా సెంటర్‌కు అవసరమైన విద్యుత్ సరఫరాకు 100 మెగావాట్ల సామర్థ్యంతో ప్రత్యేక పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణ దశలోనే 3వేల మందికి పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయి. డేటా సెంటర్ ప్రారంభమైన తర్వాత మరో 800 మందికి ఉద్యోగ అవకాశాలుంటాయి. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడంలో ఆధునిక డిజిటల్ మౌలిక వసతులు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు అభివృద్ధిని సాధించడమే రాష్ట్ర లక్ష్యమని స్పష్టం చేశారు.



## నేరుగా బ్యాంకు ఖాతాల్లో

మన సాక్షి గొంతుక డెస్క్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఇకపై కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతభాత్యాలను వారి ఖాతాల్లోనే జమ చేయనుంది. ఈ మేరకు తెలంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.అయితే ఈ వేతనాల నిర్ణయం ఈ ఏడాది ఏప్రిల్ నెల నుంచి అమలులోకి రానుంది. ఇప్పటి వరకూ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీత భత్యాలను వారికి కాకుండా కాంట్రాక్టు ఏజెన్సీలకు చెల్లించేది. వారు పీఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించకపోవడమే కాకుండా ఉద్యోగుల జీతభత్యాల్లో కోత విధించేవి. ఇవి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు చాలా కాలంగా ఎదుర్కొన్న సమస్య.అయితే కాంట్రాక్టు ఉద్యోగులు సమస్యకు చెక్ పెట్టేందుకు ఇక కాంట్రాక్టు ఏజెన్సీలకు కాకుండా నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే జీత భత్యాలను జమ చేయనుంది.

## జిల్లాల రద్దు ప్రచారం అవాస్తవం...

మన సాక్షి గొంతుక డెస్క్ జిల్లాల రద్దు అంశంపై ప్రభుత్వం ఎలాంటి ఆలోచన చేయలేదని, ఈ విషయంలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కొట్టిపారేశారు.జిల్లాల నిర్మాణం లేదా రద్దుపై ఎలాంటి ప్రతిపాదనలు లేవని స్పష్టంగా చెప్పారు.కొంతమంది కావాలనే గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని భట్టి విమర్శించారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ఇలాంటి ప్రచారాలను నమ్మొద్దని సూచించారు. ప్రభుత్వం పాలనను ప్రజలకు మరింత దగ్గర చేయడానికే జిల్లాల వ్యవస్థ తీసుకువచ్చిందని, ఆ దిశగా ఎలాంటి మార్పులు లేవని ఆయన స్పష్టం చేశారు.






## పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్

మన సాక్షి గొంతుక డెస్క్ కీలక ప్రతిపాదనను తెరమీదికి తీసుకొచ్చారు నారా లోకేష్. 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియాను ఉపయోగించకుండా చర్యలు తీసుకోవాలని భావిస్తోన్నట్లు తెలిపారు. ఈ విధానం ఏ విధంగా పనిచేస్తుందో, తమ రాష్ట్రంలో అమలు చేయడానికి ఉన్న సాధ్యసాధ్యాలను విశ్లేషిస్తోన్నామని నారా లోకేష్ వివరించినట్లు ప్రముఖ బిజినెస్ పోర్టల్ బ్లూమ్‌బెర్గ్ న్యూస్ తెలిపింది

## విజయ్ పార్టీ కి సింబల్ 'విజిల్'

మన సాక్షి గొంతుక డెస్క్ తమిళ సినీ నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ ఎన్నికల గుర్తుగా 'విజిల్' ను కేంద్ర ఎన్నికల సంఘం కేటాయించింది. మరికొద్ది నెలల్లో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్న సంగతి తెలిసిందే. నటుడు విజయ్ నూతనంగా స్థాపించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ తరపును అన్ని స్థానాల్లో అభ్యర్థులను దించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో టీవీకే పార్టీకి సీఈసీ విజిల్ గుర్తును కేటాయించింది. అలాగే కమల్ హాసన్ కు చెందిన ఎంఎన్ఎం పార్టీకి బ్యాటరీ టార్చ్ గుర్తు కేటాయించినట్టు తాజా ఉత్తర్వుల్లో పేర్కొంది.





## గురుకులలో ప్రవేశాల గడువు పొడిగింపు

మన సాక్షి గొంతుక డెస్క్గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతి ప్రవేశాలకు, 6 నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి నిర్వహించే తరగతులలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీని ఈ నెల 25వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని ఆయన తెలిపారు.ఆసక్తి గల విద్యార్థులు తమ సమీపంలోని మీసేవ కేంద్రాల ద్వారా లేదా అధికారిక వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 22వ తేదీన ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుందని వెల్లడించారు.

# రహదారి మరమ్మతులు వెంటనే చేపట్టాలని

# సిపిఐ ఆధ్వర్యంలో నిరసన..



**(మన సాక్షి గొంతుక)జనవరి 22,పినపాక ప్రతినిధి.గద్దల నాగేశ్వరరావు.**మణుగూరు నుండి ఏటూరు నాగారం వెళ్లే ప్రధాన రహదారి గుంటలను వెంటనే పూడ్చి మరమ్మత్తులు చేపట్టాలని, ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని డిమాండ్ చేస్తూ..అలాగే మణుగూరు అంబేద్కర్ సెంటర్లో ఉన్న మసీదు నుండి ఎల్ఐసి ఆఫీస్ వరకు రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయి మ్యాటవేసిన మేటను సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తొలగించాలని డిమాండ్ చేస్తూ గురువారం సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు..ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు మాట్లాడుతూ.. రోడ్డు పరిస్థితి అధ్వానంగా ఉందని,రోడ్లు ,టూ వీలర్స్ ప్రయాణికులు,డ్రైవింగ్ చేస్తున్నప్పుడు గుంటల్లో పడి కాళ్లు చేతులు పోగొట్టుకోని హాస్పిటల్ పాలైన సందర్భాలు అనేకం అని అన్నారు. దీనిపై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా స్పందన లేదని అన్నారు..రోజుకు వందల ఇసుక లారీలు,వరంగల్ నుండి ఏటూరునాగారం వరకు తిరుగుతున్నాయని, నిత్యం వేలాది మంది ప్రయాణికులు ప్రయాణం చేస్తున్నారని,అలాగే ఈనెల మేడారం జాతర ఉన్న సందర్భంగా మణుగూరు నుండి రెండు రాష్ట్రాల వాహన దారులు ఈ రహదారి నుండే ప్రయాణాలు చేసే పరిస్థితి ఏర్పడింది అని ఇప్పటికైనా సంబంధిత ఆర్ అండ్ బి శాఖ పట్టించుకుని గుంతలు లేకుండా తాత్కాలిక మరమ్మతులైన చేపట్టి ప్రమాదాలు జరగకుండా ప్రయాణికులకు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు...అలాగేఅంబేద్కర్ సెంటర్, మసీదు నుండి ఎల్ఐసి ఆఫీస్, మైత్రి హోండా షోరూం వరకు రోడ్డుకి ఇరు వైపులా సగం ఇసుకమేట వేసిందని,దానిని కూడా తొలగించాలని డిమాండ్ చేసారు...ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఎస్కే సర్వర్, మంగి వీరయ్య, ఏఐటీయూసీ మణుగూరు మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చింతల దశరథం,అదబాల ప్రవీణ్, బొగ్గుముఠా అధ్యక్షులు యాకూబ్, వీరమల్లు,లింగస్వామి, శ్రీను,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



## మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం...

**(మన సాక్షి గొంతుక)జనవరి 22,పినపాక ప్రతినిధి, గద్దల నాగేశ్వరరావు..**మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా గురువారం..మణుగూరు మండలం తోగ్గడెం గ్రామ పంచాయతీ ప్రాంతానికి చెందిన..పర్శిక గోపమ్మ (55సం:లు) సంవత్సరాలు అనారోగ్యంతో మృతి చెందారు.. ఇట్టి విషయాన్నీ తెలుసుకున్న మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ స్పందించి ట్రస్ట్ ద్వారా పర్శిక గోపమ్మ కుటుంబ సభ్యులకు 3000/– రూపాయలు దహన సంస్కారాల కోసం అందచెయ్యడం జరిగింది..ఈ కార్యక్రమంలో మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి మార్తి శ్రీనివాస్ రావు.. కోశాధికారి రంగా శ్రీనివాసరావు.. ఉపాధ్యక్షులు మంగి మల్లికార్జున్ యాదవ్, అంబులెన్స్ డ్రైవర్ ప్రదీప్,ట్రస్ట్ సభ్యులు పి. జగన్ మోహన్,చిందుకూరి రామారావు.. అమూల్ శ్రీనివాస్.. తమ్మిశెట్టి వాసు.. గ్రామ పెద్దలు పద్దం శ్రీను..తదితరులు పాల్గొన్నారు..

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



(గోదావరిఖని పట్టణం )(మన సాక్షి గొంతుక )గోదావరిఖని: సింగరేణి ఏరియా హాస్పటల్లో ఏర్పాటు చేస్తున్న క్యాథ్ ల్యాబ్ సెంటర్ పనులను గురువారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ జీఎం లలిత్ కుమార్ గకలిసి పరిశీలించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకుని, నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, క్యాథ్ ల్యాబ్ ప్రారంభమైతే రామగుండం పరిసర ప్రాంతాల ప్రజలు గుండె సంబంధిత చికిత్సల కోసం కరీంనగర్, హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే మెరుగైన వైద్యం పొందవచ్చని తెలిపారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ రాకపోకలకు సౌలభ్యంగా ఉండేలా హాస్పటల్‌కు రెండు ప్రవేశ మార్గాలు ఉండాలని సూచించారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# ఇంటి నుంచే ఎఫ్ఐఆర్ నమోదు జిల్లా ఎస్పీ



**మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి సిజిఆర్ జనవరి22** దేశంలోనే తొలిసారి అమలులోకి వచ్చిన నూతన విధానబాధితుల గౌరవం, భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రవేశపెట్టిన కొత్త విధానాన్ని మెదక్ జిల్లాలో అమలు చేస్తున్నామని జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, బాలికలు, మహిళలు పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలకు వెళ్లే సమయంలో వేధింపులకు గురవుతున్న అనేక సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయని, ఈ పరిస్థితుల్లో చాలా మంది బాధితులు భయంతో, మానసిక ఒత్తిడితో ఫిర్యాదు చేయలేకపోతున్నారని తెలిపారు. ఇలాంటి వారికి అండగా నిలిచేందుకే పోలీస్ శాఖ ఈ కొత్త విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు.మహిళలు, బాలికలు, పిల్లలు మరియు తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనయ్యే బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఇంటివద్ద నుంచే ఫిర్యాదు చేసుకునే అవకాశం రాష్ట్ర పోలీస్ శాఖ కల్పించిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రత్యేక సందర్భాల్లో పోలీసులే బాధితుల ఇంటికి వెళ్లి ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేస్తారని వివరించారు.బిఎన్ఎస్ఎస్ నిబంధనల ప్రకారం నేర సమాచారం అందిన వెంటనే జీరో ఎఫ్ఐఆర్ సహా ఏ రూపంలోనైనా కేసు నమోదు చేయాల్సి ఉంటుందని, బాధితుల గౌరవానికి భంగం కలగకుండా సేవలు అందించడమే ఈ విధాన ప్రధాన లక్ష్యమన్నారు. ఈ విధానం దేశంలోనే తొలిసారిగా అమలులోకి వస్తోందని, దీని ద్వారా బాధితులకు ఎంతో ఉపశమనం కలుగుతుందన్నారు.మహిళలు, పిల్లలపై నేరాలు, పోక్సో కేసులు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, శారీరక దాడులు, ర్యాగింగ్, బాల్య వివాహాల నిషేధ చట్టం కేసులు వంటి ప్రత్యేక నేరాల్లో ఈ ఇూూ అమలు చేస్తామని తెలిపారు. బాధితులు ఫోన్ ద్వారా సమాచారం ఇస్తే వెంటనే స్పందించి, పోలీసులే ఇంటికి వెళ్లి ఫిర్యాదు స్వీకరించి ఎఫ్ఐఆర్ నమోదు చేసి కాపీని బాధితులకు అందజేస్తారని చెప్పారు. అవసరమైన సాక్ష్యాల సేకరణ, వాంగ్మూలాల నమోదు కూడా అక్కడికక్కడే చేపడతామని స్పష్టం చేశారు.మెదక్ జిల్లాలో ఈ విధానం పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నామని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని నేరాలపై భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ. శ్రీ. డి.వి. శ్రీనివాస రావు విజ్ఞప్తి చేశారు.

# అందమైన చేతిరాత అందరికీ సాధ్యమే ఎజస్ అమ్మద్






**మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి సిజిఆర్ జనవరి22** ప్రముఖ చేతిరాత నిపుణుడు సిద్ధిపేట వాస్తవ్యులు ఎజాస్ అహ్మద్ గారిచే ఈరోజు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి పాఠశాలలో విద్యార్థులకు అందమైన చేతిరాత ఎలా రాయాలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ఏజాస్ అహ్మద్ మాట్లాడుతూ రాత బాగుంటే మనుగడ కూడా బాగుంటుందని, తలరాతను మార్చడం కష్టం కావచ్చు కానీ చేతిరాతను మార్చుకోవడం సులభమే. చదవటం ఎంత ముఖ్యమో తప్పులు లేకుండా రాయడం కూడా అంతే ముఖ్యమని, సులభ పద్ధతులలో అందమైన చేతిరాత నేర్పేందుకు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఈ శిక్షణ దోహదపడుతుందని, తనపై తనకు నమ్మకం ఏర్పడడానికి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడానికి చేతిరాత చేయూతనిస్తుందని ఎజాస్ అహ్మద్ సార్ తెలియడం జరిగింది. విద్యార్థులకు నిర్మాణాత్మకంగా ఆలోచింపజేస్తుంది. స్వీయ క్రమశిక్షణ పెంపొందింప చేస్తుంది. అందుకే పిల్లలకు విద్యార్థి దశలోనే అందంగా రాయడం నేర్పించడం అవసరం అని తెలుగుతోపాటు హిందీ మరియు ఆంగ్ల భాషను కూడా ఎలా అందమైన దస్తూరి తో రాయాలో, ఏజాస్ అహ్మద్ సార్ విద్యార్థులను ఉద్దేశించి తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సాంబయ్య సార్ గారు, మరియు మండల విద్యాధికారి శ్రీ సీతారాం సార్ ఉపాధ్యాయులు వెంకట స్వామి, నవనిత, శ్రీనివాస్,నర్సింహా రెడ్డి, పద్మజ, అర్చన, అమూల్య, ఖదీర్,సునీత, వాణిశ్రీ, శైలజ,విజయ్ మోహన్,రాధిక, వెంకటరెడ్డి,రేణుక, రాము, చార్లెస్,ధనరాజ్ లు పాల్గొనడం జరిగింది.

# పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన నాగపురి కిరణ్ కుమార్ గౌడ్



మన సాక్షి గొంతుక
బచ్చన్నపేట మండలం
తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని హైదరాబాద్ లోని వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని జనగాం, చేర్యాల మున్సిపాలిటి లలో కాంగ్రెస్ పార్టీ స్థితి గతులు మరియు పొత్తులపై వారి దృష్టి కి తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా రెండు మున్సిపాలిటీ లలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా అందరు సమన్వయశీ తో కృషి చేయాలని సూచించడం జరిగింది.

# గ్రామ అభివృద్ధికి సమిష్టిగా కృషి



**మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి సిజిఆర్ జనవరి22 మెదక్ జిల్లా** శివ్వంపేట మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో నేడు సర్పంచ్ గుణంగారి రాజు అధ్యక్షతన పాలక వర్గం సమావేశం నిర్వహించారు. సర్పంచ్ గుణంగారి రాజు మాట్లాడుతూ గ్రామంలో మంచి నీటి ఎద్దడి లేకుండా చేయాలని తిమ్మాపూర్ గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న మన బాధ్యతగా మనమందరము కలిసి పని చేయాలని పలక వర్గం సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోడకంచి శ్రావణి ప్రవీణ్ గౌడ్. పంచాయతీ కార్యదర్శి. వార్డు సభ్యులు ఒగ్గు మైసమ్మ మలేష్ యాదవ్. పద్మా లింగం యాదవ్. శ్రీనివాస్ గౌడ్. లక్ష్మీ నరసయ్య. తదితరులు పాల్గొన్నారు

## జన్వాడ ప్రభుత్వ పాఠశాలలో మోకిల పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):**మోకిల పోలీసుల ఆధ్వర్యంలో జన్వాడ ప్రభుత్వ పాఠశాలలో గురువారం అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత పైన అవగాన సదస్సు, ఎస్సే రైటింగ్, పెయింటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి మోకిల సీఐ వీరబాబు గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని హెల్మెంట్, సీటు బెల్టు ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, రాంగ్ రూట్, త్రిబుల్ రైడింగ్ చేయరాదని, అలాగే వాహనం నడిపేటప్పుడు డాక్యుమెంట్స్ కలిగి ఉండాలని కోరారు. ఏదైనా ఎమర్జెన్సీ ఉంటే 100కి కాల్ చేసి సమాచారం ఇస్తే తక్షణమే స్పందిస్తామని చెప్పారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని, కాంపిటీషన్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఐ సమరం రెడ్డి, ఎస్ఐలు ధర్మరాథోడ్, పద్మ, ఎంఈఓ అక్బర్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి
# రానున్న హీరో సుమన్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)**

శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి నేడు శుక్రవారం స్వామివారి దర్శనానికి సీనియర్ సినీ నటుడు, ప్రముఖ హీరో సుమన్ రానున్నారని ఆలయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు స్వామి తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. మరకత శివాలయం రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తుండగా ప్రముఖులు స్వామిని దర్శించుకోవడం భక్తుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతోంది. హీరో సుమన్ రాకతో ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకోనుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా దొంతర వేణి శేఖర్
# ఏకగ్రీవ ఎన్నిక



**మన సాక్షి/మల్యాల, ఎన్, శ్రీనివాస్**మల్యాల మండల కేంద్రం ముదిరాజ్ పెద్ద సంఘం అధ్యక్షులుగా దొంతరవేణి శేఖర్,మరియు ముదిరాజ్ యువజన విభాగం అధ్యక్షులుగా దొంతరవేణి గంగాధర్, ఉపాధ్యక్షులుగా కిసారా గణేష్,ప్రధాన కార్యదర్శిగా గడుగు రవి, కార్యదర్శిగా ఐతరవేణి వెంకటేశం, కోశాధికారీగా రుద్రవేణి రవి, సలహాదారులుగా గడుగు ఆంజనేయులు,నీలం రవి,కోయిల మల్లేశం లను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షునిగా హెచ్ వెంకటేశ్వరరావు మాదిగ.



**సత్తుపల్లి జనవరి 22 మన సాక్షి న్యూస్:ఖమ్మం** జిల్లా టి ఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షునిగా హెచ్ వెంకటేశ్వరరావు. సత్తుపల్లి టీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ జాతీయ మరియు ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా ప్రకటించడం జరిగినది సత్తుపల్లి నియోజకవర్గంలో కాకర్లపల్లి గ్రామానికి చెందిన టీ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి గత 28 సంవత్సరాల కాలంలో ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడిన వ్యక్తి గా హెచ్ వెంకటేశ్వరరావు కి పేరు ఉంది రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఏ కార్యచరణ ఇచ్చిన ముందుండి నడిపించిన వ్యక్తి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘాల హక్కులకై పోరాడిన వ్యక్తి సంఘాన్ని ముందుండి నడిపించిన హెచ్ వెంకటేశ్వరరావు అని రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి మేళ్లచెరువు నాగేశ్వరావు సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి హెచ్ హరీష్ మాదిగ వేంసూరు మండల అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు కల్లూరు మండల అధ్యక్షులు వేల్పుల జానీ ఖమ్మం జిల్లా నాయకులు పొట్ట పింజర వెంకటరత్నం ముదిగొండ మండల అధ్యక్షులు కొత్తపల్లి నరసింహ విద్యార్థి సంఘ అధ్యక్షులు కర్ష ఉపేందర్ మహిళా మండలి జిల్లా అధ్యక్షురాలు మేళ్లచెరువు నాగమణి కురి నరసింహ చింతకాని మండల అధ్యక్షులు సింగారపు బాబురావు ఖమ్మం జిల్లా కమిటీ తరపున శుభాకాంక్షలు తెలియజేసినారు.

# బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా బొల్లినేని రాజేష్ యాదవ్ నియామకం.....



**(మన సాక్షి గొంతుక)జనవరి 22,పినపాక ప్రతినిధి...గద్దల నాగేశ్వరరావు**జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆదేశానుసారం, తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శిగా అశ్వాపురం మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన బొల్లినేని రాజేష్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ రిగా అరుణ్ కుమార్ అధికారికంగా నియామక ఉత్తర్వులను గురువారం జారీ చేశారు..ఈ సందర్భంగా బొల్లినేని రాజేష్ యాదవ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య మరియు సంఘం పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో బీసీల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం మీరు ఎటువంటి పిలుపునిచ్చినా నిరంతరం కృషి చేస్తానని, సంఘం బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. రాజేష్ యాదవ్ నియామకం పట్ల పలువురు బీసీ నాయకులు మరియు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు భద్రత సాధ్యం మెదక్ ఎమ్మెల్యే
# 100 హెల్మెట్ల పంపిణీ బైక్ ర్యాలీ నిర్వహణ




**మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి సిజిఆర్ జనవరి22 రామాయంపేట్** పట్టణంలోని స్కూల్ గ్రౌండ్‌లో 100 హెల్మెట్ల పంపిణీ కార్యక్రమంలో అధికారులు పాల్గొని, అనంతరం స్కూల్ గ్రౌండ్ నుండి వినాయక ఫంక్షన్ హాల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.అనంతరం రామాయంపేట్ వినాయక ఫంక్షన్ హాల్‌లో స్కూల్ మరియు కాలేజ్ విద్యార్థులకు భారీ ఎత్తున రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు మెదక్ ఎమ్మెల్యే శ్రీ రోహిత్ ముఖ్య అతిథులుగా హాజరై సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం సగటున దాదాపు 27 వేల రోడ్డు ప్రమాదాలు జరుగుతుండగా, అందులో సుమారు 7500 మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. గత ఏడాది సుమారు 800 మంది హత్యలకు గురైతే, అదే కాలంలో రోడ్డు ప్రమాదాల్లో సుమారు 7500 మంది మరణించారని, అంటే హత్యలకన్నా పది రెట్లు ఎక్కువ మంది రోడ్లపై ప్రాణాలు కోల్పోతున్నారన్న విషయం తీవ్ర ఆందోళనకరమని అన్నారు.2025లో ప్రమాదాల సంఖ్య పెరిగినప్పటికీ, మృతుల్లో 80 శాతం మంది ద్విచక్ర వాహనదారులే ఉండటం ఆందోళనకరమని, ముఖ్యంగా యుక్త వయసు యువత ఎక్కువగా ప్రాణాలు కోల్పోతుండటం బాధాకరమని తెలిపారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, హెల్మెట్ స్ట్రాప్ సరిగ్గా బిగించుకోవాలని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం చేయరాదని, మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాంతకమని హెచ్చరించారు.రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోలు నడపడం, ఓవర్‌లోడింగ్, హైబీమ్ లైట్లు వాడడం, ఎడమ వైపు నుంచి ఓవర్‌టేక్ చేయడం వంటి ఉల్లంఘనలే ప్రమాదాలకు ప్రధాన కారణాలని స్పష్టం చేశారు.అదే విధంగా, రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు వెంటనే సహాయం అందించిన వారికి ప్రభుత్వం నుండి నగదు బహుమతి అందజేయడం జరుగుతుందని, ప్రజలు ముందుకొచ్చి బాధితులను ఆదుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా మెదక్ ఎంఎల్ఏ గారు మాట్లాడుతూ ప్రజలు వాహనాలు సురక్షితంగా వాహనాలు నడిపి తమ గమ్యాన్ని స్థానలను చేరుకోవాలని, దేశ వ్యాప్తంగా 4లక్షల ఆక్సిడెంట్ లు జరుగుతున్నాయాని అందులో 1లక్ష 50 వెల మంది వరకు మరణిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యార్థులకు వారి తల్లీదండ్రులు రోడ్డు నియమాలు పాటించేలా కృషి చేయాలని అన్నారు. చివరగా విద్యార్థులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ శ్రీ నరేందర్ గౌడ్, రామాయంపేట్ ఇన్‌చార్జ్ సీఐ శ్రీ రంగా కృష్ణ, ఆర్టీఓ శ్రీ వెంకట స్వామి, +వీ= ప్రతినిధి శ్రీమతి షాలిని, +వీ= మేనేజర్, ఎస్ఐ బాలరాజ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## బోడెపుడి విశ్వనాథం కి నివాళులర్పించిన
# కాంగ్రెస్ పార్టీ నాయకులు

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర పట్టణంలో విశ్రాంతి ఉపాధ్యాయులు బోడెపుడి విశ్వనాథం దశదినకర్మలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాటిబండ్ల సత్యంబాబు,మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు షేక్ జహంగీర్,మాగం ప్రసాద్, మైలవరపు చక్రి,ఎస్ వి వి నాయుడు,తోట సాయి మొదలగువారు పాల్గొని నివాళులర్పించారు.




# శివప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీడీవో

**మన సాక్షి గొంతుక ప్రతినిధి//కాల్వశ్రీరాంపూర్(మెడిద రవీందర్ రెడ్డి)** కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని ఉషన్నపల్లి గ్రామానికి చెందిన సూర్య రిపోర్టర్ దివంగత బాలే శివప్రసాద్ గుండెపోటుతో మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, అయన చిత్రపటానికి పూలతో నివాళులర్పించిన ఎంపీడీవో రామ్మోహన్ చారి.. శివప్రసాద్ చాలా మృదు స్వభావి అని, సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకువచ్చి, సమస్యల పరిష్కారానికి కృషిచేవాడని ఎంపీడీవో అన్నారు. వారి వెంట ఆయా పంచాయతీ కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.



# మన సాక్షి గొంతుక జుక్కల్ ఆర్ సి ప్రతినిధి జనవరి 22

ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా.బిచ్కుంద 10 వ వార్డు అభ్యర్థి జిరిగే స్వాతి సంజుకామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపాలిటీ లోని పదవ వార్డు బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న జిరిగే స్వాతి సంజు ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మాజీ ఎంపీ బి బి పటేల్ ఆధ్వర్యంలో. అభివృద్ధి చేస్తానని తెలిపారు.నిరంతరం ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల కోసం పోరాడుతానని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీకి నుంచి నాయకులు ఉన్నారని గెలిచి తీరుతానని ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి ఒక్కరు భారతీయ జనతా పార్టీ పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.బీజేపీ పాలనలోనే భారతదేశానికి ప్రపంచస్థాయి గుర్తింపు లభించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం వల్ల నేడు భారతదేశం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచిందన్నారు.

## మధిర డిపో నందు ఘనంగా జాతీయ రోడ్డు భద్రత
# మహోత్సవాలు





మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర డిపో నందు ప్రమాద రహిత డ్రైవర్ ఉద్యోగులయినా డి శ్రీనివాసరావు,జి మురళీ బాబు,కెవిస్ రాజు లను సన్మానించడం జరిగింది.ఈ సన్మానసభ కు వరప్రసాద్ ఎంవీఐ,వైరా సీఐ సురేష్ ముఖ్య అతిథులుగా హాజరు అయ్యి ప్రమాద రహిత డ్రైవర్స్ ను సన్మానిచడం జరిగింది.రోడ్డు భద్రత మాసోత్సవాల పై ఎస్ఎఫ్ఎస్ స్కూల్ నందు వ్యాస రచన పోటీ నిర్వహించడం జరిగింది.ఈ వ్యాస రచన పోటీలో మొదటి బహుమతి ఎస్కె బషీరుద్దీన్,రెండవ బహుమతి నాగపూర్ణిక,మూడవ బహుమతి వెంకట్ లాస్య బహుమతులు పొందారు.ఈ కార్యక్రమం లో మధిర డిపో మేనేజర్ ఆర్ రామయ్య మరియు మధిర డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## చామలేడులో కనకదుర్గ, గౌరమ్మ సన్నిధిలో
# శివస్వాముల పూజలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం చామలేడు గ్రామంలోని కనకదుర్గ కాలనీ గురువారం ఆధ్యాత్మిక నిలయంగా మారింది. కాలనీ వాసుల ఆధ్వర్యంలో స్థానిక కనకదుర్గమ్మ, గౌరమ్మ దేవాలయ ప్రాంగణంలో శివ స్వాములకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ ఆధ్యాత్మిక వేడుక దేవాలయ అర్చకులు కొప్పోజు నాగరాజు చారి ఆధ్వర్యంలో, ప్రముఖ పురోహితులు అన్నెపర్తి శివాజీ శర్మ, భార్గవ్ శర్మల పర్యవేక్షణలో శాస్త్రోక్తంగా నిర్వహించబడ్డాయి. ఆలయంలోని అమ్మవార్లకు, స్వామివారికి విశేష అభిషేకాలు, అర్చనలు జరిపారు. అనంతరం శివ స్వాములకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, మంగళ హారతులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి, భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో భక్తిభావం వెల్లివిరిసేలా ఈ వేడుకను విజయవంతంగా నిర్వహించినట్లు నిర్వాహకులు ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ఎర్రుపాలెం మండల పరిధిలోని చంద్రగూడెం గ్రామంలో సొసైటీ కార్యాలయం నందు నవశకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించటం, జరిగింది.ఈ కార్యక్రమానికి చంద్రగూడెం పిఎసిఎస్ చైర్మన్ మార్ల వెంకట రోషయ్య ముఖ్య అతిథిగా పాల్గొని కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ కంటి సమస్యతో బాధపడే వారు పెద్ద సంఖ్యలో పేషెంట్లు పాల్గొని ఉచితంగా కంటి పరీక్ష చేయించుకొని 50 శాతం డిస్కౌంట్ తో కళ్ళజోళ్ళు తీసుకోవడం జరిగింది.




# ఎమ్మార్వో ను సన్మానించిన నాయకులు

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలంకు నూతనంగా వచ్చిన ఎమ్మార్వో ఇంద్రవల్లి హుస్సేన్ ని టిఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో శ్రీ సాయి చంద్ర ఫౌండేషన్ చైర్మన్ ,బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు ఇరుగు సిద్దులు, బిఆర్ఎస్ నాయకులు అల్వాల ఎల్లయ్య, చాట్ల డానియల్ ,తాంద్ర కరుణాకర్ పాల్గొన్నారు.

# సేవాభావమే ఆయుధంగా.. గెలుపే లక్ష్యంగా 19వ డివిజన్ రేసులో వేన్నం రజితా రెడ్డి

## కాంగ్రెస్ టికెట్ కోసం పోటీలోకి దిగిన నగర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు



మన సాక్షి/కరీంనగర్ ప్రతినిధికరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్ (రేకుర్తి) కార్పొరేటర్ స్థానం జనరల్ మహిళా కేటగిరీగా ఖరారవడంతో కాంగ్రెస్ పార్టీలో టికెట్ రేసు ఆసక్తికరంగా మారింది. ఈ స్థానానికి కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం నగర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వేన్నం రజితా రెడ్డి బరిలో నిలవడంతో రాజకీయ వర్గాల్లో చర్చ జోరుగా సాగుతోంది.కాంగ్రెస్ పార్టీలో చేరిన అనతి కాలంలోనే జిల్లా మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించిన వేన్నం రజితా రెడ్డి, పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ జిల్లా స్థాయి నాయకుల ప్రశంసలు అందుకున్నారు. ఆమె సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం సిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించింది.మహిళా కాంగ్రెస్కు పటిష్ట బలం సిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కొనసాగుతూ అనేక మంది మహిళా కార్యకర్తలను తీర్చిదిద్దిన రజితా రెడ్డి, పట్టణం నుంచి గ్రామ స్థాయి వరకు పార్టీ బలోపేతానికి కృషి చేశారు. మహిళల హక్కులు, సంక్షేమ అంశాలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రత్యేక గుర్తింపు సాధించారు.రేకుర్తిలో పెరుగుతున్న మద్దతు రేకుర్తి డివిజన్లో ప్రజల సమస్యలపై స్పందిస్తూ ముందుండే నాయకురాలిగా రజితా రెడ్డికి మంచి పేరు వచ్చింది. ముఖ్యంగా మహిళలు, యువత నుంచి ఆమెకు బలమైన మద్దతు లభిస్తోంది. డివిజన్ అభివృద్ధికి ఆమెలాంటి నాయకత్వం అవసరమని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ నుంచి కార్పొరేటర్ టికెట్ వేన్నం రజితా రెడ్డికే కేటాయిస్తే భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని పార్టీ వర్గాలు ధీమా వ్యక్తం

# పల్లా అంటేనే ఒక ధైర్యం....

## వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే...



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మల్లవరం వెంకటేశ్వర్ రెడ్డి తన తండ్రి జ్ఞాపకార్థం లక్ష్మాపురం గ్రామంలో ఉచిత వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయగావాటర్ ప్లాంట్ ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయలు కొట్టి వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నూకల కల్పన రాజిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి ఉన్నారనే ధైర్యంతోనే హామీలు ఇవ్వడం జరిగిందని, ఆ హామీలుఒక్కొక్కటినెరవేర్చుకుంటూ వస్తున్నామని, పల్లా అంటే ధైర్యం ధైర్యం అంటేనే పల్లా అని ధీమా వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ ట్రాక్టర్ రిపేర్ సమస్యతో చెత్తాచెదారం తొలగించడంలో ఇబ్బందులు పడుతున్నామని దానికి అవసరమైన ఆర్థిక స్తోమత లేదని తెలియజేయడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే 30 వేల రూపాయలు అందించారు. అక్కడే ఉన్న గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వృద్ధ దంపతులు వారి సమస్య తెలియజేయడంతో వారికి ఐదు వేల రూపాయల అందించారు. మల్లవరం వెంకటేశ్వర్ రెడ్డి తన తండ్రి మల్లవరం రమేష్ రెడ్డి జ్ఞాపకార్థం లక్ష్మాపురం గ్రామప్రజలకుఉచితంగావాటర్ప్లాంట్అందించారనిఎమ్మెల్యేపల్లాతెలిపారు.గ్రామానికిస్వచ్ఛమైనతాగునీరుఅందించాలనేఉద్దేశంతోచేసినఈసేవాకార్యక్రమం అభినందనీయమన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తాగునీరు అందించిందని గుర్తు చేశారు. ఆ పథకం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడుఎండి ఫిరోజ్ , సర్పంచ్ ఫోరం మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, సర్పంచులు కల్పన రాజిరెడ్డి,ఆరేరవికుమార్, కళ్యాణి పరుశురాములు, కవిత మురళి, మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి,ఇర్రి రమణారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, చల్ల శ్రీనివాసరెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి ఉప సర్పంచ్లు ,వార్డ్ మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.



### రోడ్డు భద్రతా అవగాహన పోస్టర్ ఆవిష్కరించిన

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ/పాలకుర్తి:జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలమేరకు తెలంగాణ రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ సభ్యులు చిలువేరు అభి గౌడ్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా అవగాహన పోస్టర్‌ను రూపొందించారు.ఈ పోస్టర్‌ను పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు చొరవ తీసుకున్న చిలువేరు అభి గౌడ్ ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.యువత అంతా అభి గౌడ్ ని స్ఫూర్తిగా తీసుకుని,రోడ్డు భద్రతా నియమాలపై గ్రామగ్రామాన అవగాహన కల్పించాలని కోరారు.పాలకుర్తి నియోజకవర్గం,జనగామ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ క్షేమంగా ఉండాలన్నదే తమ ఆకాంక్ష అని ఆమె తెలిపారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని,అది ఇతరుల కోసం కాదు,మన కుటుంబాల భద్రత కోసమని గుర్తుచేశారు. “రోడ్డు భద్రత – అందరి భద్రత“ అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె సూచించారు.హెల్మెట్ ధరించడం,సీట్ బెల్ట్ పెట్టుకోవడం,అతివేగాన్ని నియంత్రించడం వంటి ప్రాథమిక సూత్రాలను పాటించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు.నియోజకవర్గంలో ట్రాఫిక్ నియమాలను అమలు చేసేలా,ప్రమాదాల నివారణకు అవసరమైన తగిన చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరిస్తూనే,ప్రజల్లో స్వచ్ఛంద మార్పు వచ్చేలా కార్యక్రమాలు చేపడతామని ధీమా వ్యక్తం చేశారు.

### తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్

## అడ్మిషన్ల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్లో 202627 విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ల వాల్ పోస్టర్‌ను జనగామ జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ విక్రమ్ కుమార్,అసిస్టెంట్ బీసీ వెల్ఫర్ ఆఫీసర్ బి రవీందర్,స్కూల్ ప్రిన్సిపాల్ కె. కుమారస్వామి, కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ బాబు కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అడ్మిషన్లకు సంబంధించిన పూర్తి వివరాలు పోస్టర్‌లో పొందుపరిచినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు,జమాల్ షరీఫ్,మొహమ్మద్ సలీమ్ , అజారుద్దీన్,హం సాత్ ఫౌండేషన్ చైర్మన్ యాకూబ్ పాషా,మౌలానా అబ్దుల్ రహమాన్ ముస్లిం,మైనారిటీ మత పెద్దలు హాజరై మాట్లాడారు.జనగామ పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ మరియు కాలేజ్ లలో నాణ్యమైన విద్యతో పాటు అన్ని మౌలిక వసతులు కల్పిస్తు పదవ తరగతి విద్యార్థులు సైతం అద్భుతమైన ఫలితాలను సాధిస్తూ ఉత్తమ ఉపాధ్యాయులతో బోధన నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ మౌలానా చే నమాజ్ ఉర్దూ బోధన లాంటి అద్భుతమైన వసతులతో కూడిన ఈ యొక్క మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, కళాశాలలను మైనార్టీ ప్రజానీకం ఇలాంటి అద్భుతమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సంవత్సరం గాను అడ్మిషన్లను పెంచే విధంగా ప్రతి మైనార్టీ నాయకులు బాధ్యత తీసుకొని మైనార్టీ ప్రజానీకంలో అవగాహన తీసుకురావాలని వారు పిలుపునిచ్చారు.

### మూసాపేట నామకరణ ఉత్సవంలో

## పాల్గొన్న బంధుమిత్రులు



మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి సిజిఆర్ జనవరి22 మూసాపేట గ్రామంలో పాండు శోభల కుమారుని నామకరణఉత్సవంలో పాల్గొన్న బంధుమిత్రులు కాంగ్రెస్ యువ నాయకులు కృష్ణ ముదిరాజ్ పాలుపంచుకున్నారు బారసాలకు హిందూ సంప్రదాయంలో ప్రత్యేక సంస్కృతి ఉంది హిందూ సంప్రదాయంలో నామకరణం అంటే శిశువుకు పేరు పెట్టే మహోన్నత శుభకార్యం బారసాల అనేది 11 రోజులకు లేదా 21 రోజులకు జరుపుకుంటారు రాశి నక్షత్రాల ఆధారంగా మంచి పేరును నిర్ణయించి ఉయ్యాలలో వేస్తూ ఈ వేడుకను బంధుమిత్రుల శ్రేయోభిలాషుల మధ్య ఉత్సవం జరుపుకుంటారు ఇది ఒక శుభకార్యం పవిత్రమైన వేడుక శిశువు భవిష్యత్తు శ్రేయస్సుకు కుటుంబ సాంప్రదాయాల సంస్కృతి కోసం చేస్తారు జాతకర్మ తర్వాత 21 రోజులకు జరుపుకుంటారు దేవాలయాల్లో లేదా ఇంట్లో శుభముహూర్తాలలో చేస్తారు విధానం అనేక రూపాల్లో ఉంటుంది పళ్లెంలో బియ్యం పోసి బంగారు లేదా వెండి వస్తువుతో బిడ్డ చెవిలో పేరును చెప్పడం జరుగుతుంది రాశి నక్షత్రాల ఆధారంగా పేరును ఎంచుకుంటారు నక్షత్ర నామం కొన్ని సాంప్రదాయాల్లో అక్షరాల సంఖ్య శుభగ్రహాల ఆధిపత్యం వంటివి. చూస్తారు నామకరణ ఉత్సవంలో బంధువులు మిత్రులు అచ్చయ్య సత్యనారాయణ హేమంత్ విజయ్ వెంకట్ రాము సరిత శిరీష అరుంధతి శ్రీను తదితరులు ఈ వేడుకలో ఆనంద ఉత్సాహంతో అందరూ పాలుపంచుకున్నారు

### మర్లపాడు ఉన్నత పాఠశాలలో

## ఘనంగా ప్రారంభమైన సీఎం కప్ క్రీడలు



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్గ్రామీణ ప్రాంతంలో ప్రతిభా క్రీడాకారులను గుర్తించే ప్రక్రియలో భాగంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన సీఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా మధిర మండలంలోని మర్లపాడు ఉన్నత పాఠశాలలో వాలీబాల్ పోటీలు క్లస్టర్ స్థాయిలో పోటీలు ప్రారంభించడం జరిగిందని మర్లపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి బీమరాజు తెలిపారు..క్రీడలు నిర్వహణలో భాగంగా రెండవ రోజు మర్లపాడు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వాలీబాల్ పోటీల విజేతలు బాలుర సీనియర్స్, జూనియర్స్ విభాగం నందు ప్రథమ బహుమతి – జడ్పిహెచ్ఎస్ మర్లపాడు ద్వితీయ బహుమతి –జడ్పిహెచ్ఎస్ మాటూరు బాలికల సీనియర్స్,జూనియర్స్ విభాగం నందు ప్రథమ బహుమతి – జడ్పిహెచ్ఎస్ మర్లపాడు ద్వితీయ బహుమతి –జడ్పిహెచ్ఎస్ మాటూరు పాఠశాలలు బహుమతులు సాధించడం జరిగిందని, గెలుపొందిన వారికి ఈ నెల 28న మధిరలో మండల స్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని క్రీడల కార్యదర్శి మాటూరు ఉన్నత పాఠశాల పిడి బొగ్గుల శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వి వెంకటేశ్వర్లు, యన్ కమలాకర్ రావు ఉపసర్పంచ్ యు పకీరారెడ్డి మత్రపాడు గ్రామ పెద్దలు చల్లా లింగారెడ్డి,మాజీ సర్పంచ్ వి నాగిరెడ్డి,ఆర్ రాంబాబు యస్ వెంకట్ రెడ్డి మాటూరు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సునీత వీరయ్య,మర్లపాడు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సమ్మక్క- సారలమ్మ జాతర ప్రాంగణం ప్రారంభోత్సవం



(రామగుండం పట్టణం) (మన సాక్షి గొంతుక )పెద్ద బావికి చుట్టు ఫెన్సింగ్, జాలి వేయించడానికి తగిన చర్యలు తీసుకుంటా– రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం అంతర్గం సమ్మక్క సారలమ్మ జాతర జరుగు ప్రాంగణాన్ని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ప్రారంభించడం జరిగింది. అనంతరం అంతర్గాన్ పెద్దబావిని సందర్శించి, గతం నుండి ప్రజలకు వినియోగంలో లేనటువంటి బావిని నూతనంగా ఎన్నికైనటువంటి టి టి ఎస్ అంతర్గం సర్పంచ్ ఆంగోత్ ఆంగోతు రవి కుమార్ నాయక్ ప్రజలకు నీరు ఉపయోగపడే విధంగా బావిని క్లీన్ చేసిన విధానాన్ని రామగుండం శాసనసభ్యులు అభినందించి. సర్పంచ్ రవి కుమార్ నాయక్ శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ కు బావి చుట్టూ ఫెన్సింగ్ వేయడానికి బావిలో ఏమి పడకుండా జాలి వేయించడానికి కావలసిన పి న్లన్, పైన జాలి కావాలని కోరగా దానికి శాసనసభ్యులు సానుకూలంగా స్పందించారని దీనికి రామగుండం శాసనసభ్యులు రాజు ఠాగూర్ కు గ్రామం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినట్టు సర్పంచ్అంగోత్ రవికుమార్ నాయక్ తెలిపారు. అనంతరం సమ్మక్క– సారలమ్మ జాతర, చేతిపంపు బోరు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో, గోలివాడ స్పెషల్ ఆఫీసర్ అలేఖ్య పటేల్, జాతర కమిటీ చైర్మన్ గీట్ల శంకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చంద్ర రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, జాతర కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



అదుపుతప్పి ఆటో బోల్తా పడి తీవ్ర గాయాలకు

# గురైన ప్రయాణికులు

(రామగుండం పట్టణం) (మన సాక్షి గొంతుక )గాయాలైన వారిని ఆసుపత్రి తరలించి మానవత్వం చాటిన- అంతర్గం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోగేవెంకట స్వామి అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గం గ్రామం పెద్ద బావి మూల వద్ద పెద్దంపేట నుంచి అంతర్గాం వస్తున్నటువంటి అంతర్గాం కు చెందిన ఆటో బోల్తా పడి ఆటో డ్రైవర్ తో సహా ముగ్గురు ప్రయాణికులకు తీవ్ర గాయాలు కావడం జరిగింది. సమాచారం అందుకొని సంఘటన స్థలానికి చేరుకున్న అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోగె వెంకటస్వామి అత్యవసర 108 అందుబాటులో లేకపోవడంతో తాను వారి పోలీస్ జీప్ లో గాయలై న ఆటో డ్రైవర్ ను,మిగత వారిని దారివైపుగా వస్తున్నటువంటి ఆటోలలో గాయాలైనటువంటి వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. వివరాల్లోకి వెళితే టిటిఎస్ అంతర్గాం గ్రామానికి నేరెళ్ల పద్మ, అమృతమ్మ ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు, అక్బర్ నగర్ కు చెందిన మల్లమ్మ, టి టి ఎస్ అంతర్గాం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ఆటో లో పెద్దంపేట పోచమ్మ వద్దకు వెళ్లితిరిగి అంతర్గాం వైపు రాగా ఆటో బోల్తా పడితీవ్ర గాయాల పాలు కావడం జరిగిందని తదుపరి విషయాలు తెలుసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్టు అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ భోగెవెంకటస్వామితెలిపారు.అంతేకాకుండా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ దగ్గరుండి తన జీపు లో గాయాల పాలైన వారిని ఎక్కించి మానవత్వం చాటడం జరిగింది.

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం క్యాలెండర్ ను

# ఆవిష్కరించిన- కలెక్టర్ శ్రీ కోయార్ష



(రామగుండం పట్టణం) (మన సాక్షి గొంతుక) పెద్దపెల్లి జిల్లా శాఖ 2026 సంవత్సరం క్యాలెండర్ ను శ్రీ కోయ శ్రీహర్ష, కలెక్టర్ పెద్దపల్లి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు శ్రీ తూము రవీందర్ కార్యదర్శి శ్రీ లెంకల బ్రహ్మానందరెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీమతి కె అలివేణి, ఉపాధ్యక్షులు వై.కుమార్, ఎండి సాజిద్ అలీ, డాక్టర్ డి రాజు, సంయుక్త కార్యదర్శులు శ్రీ గొడిశల శ్రీనివాస్, శ్రీ పల్లాటి శ్రీనివాస్, శ్రీమతి రౌతు అలేఖ్య, కార్యాలయ కార్యదర్శి శ్రీ వెంగళ రవీంద్రనాథ్, క్రీడల కార్యదర్శి శ్రీ మండల రవీందర్, కార్యవర్గ సభ్యులు కుమారి కొత్తూరి సింధూరి తదితరులు పాల్గొన్నారు.



# వాహనదారులకు సురక్షిత రోడ్డు ప్రయాణం పై అవగాహన

**మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి సిజిఆర్ జనవరి 22 మెదక్ జిల్ల** తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో అరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా తూప్రాన్ పట్టణంలోని డైలీ మార్కెట్ ప్రాంతంలో ప్రజలకు రోడ్డు భద్రత నియమాల గురించి తూప్రాన్ ఎస్ఐ గంగరాజు మహిళా ఎస్సై జ్యోతి పోలీసు సిబ్బంది తో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కూరగాయలకు సంబంధించిన వారు తగిన జాగ్రత్తలు తీసుకొని వారి యొక్క సరకులను సురక్షితంగా గమ్య స్థానాలకు రవాణా చేసుకోవడం విషయం గురించి అలాగే ప్రతీ వాహనదారులు హెల్మెట్ సీటు బెల్ట్ ఖచ్చితంగా పెట్టుకొని ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ప్రతి సురక్షితంగా గమ్యం చేరాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వాహనదారులు తూప్రాన్ పుర ప్రజలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతరను విజయవంతం చేయాలి





స్టేషన్ ఘన్‌పూర్/ చిల్పూరు, జనవరి 22, (మనసాక్షి గొంతుక) :స్టేషన్ ఘన్‌పూర్, చిల్పూర్ మండలాల్లో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ మినీ జాతరను విజయవంతం చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం స్టేషన్ ఘన్‌పూర్, చిల్పూర్ మండలాల్లోని ఇప్పగూడెం, శ్రీపతిపల్లి, లింగంపల్లి, జిట్టెగూడెం, తాటికొండ, చిల్పూరులో పనులను ప్రారంభించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, జాతర కమిటీ చైర్మన్లు, స్థానిక సర్పంచులు సమన్వయంతో విజయవంతం చేయాలని అన్నారు. జాతర ప్రాంతాలలో ఫార్మేషన్ రోడ్లు, గద్దెల కలరింగ్, టాయిలెట్స్, త్రాగు నీరు, విద్యుత్ శాఖ సంబంధిత పనులన్నింటిని 24వ తేదీ నాటికి పూర్తి చేయాలని సూచించారు. నియోజకవర్గ పరిధిలోని 7 మినీ సమ్మక్క సారలమ్మ జాతరలలో వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం 54లక్షలు మంజూరు అయ్యాయని అన్నారు. 9లక్షల ఎంపీ నిధులతో 6 జాతరలలో హైమాస్ లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఫార్మేషన్ రోడ్లు, విద్యుత్ వంటి పనులకు మరో 26లక్షలు మంజూరు చేసినట్లు మొత్తం 89లక్షల 50 వేలతో జాతరలలో ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తులకు అన్ని రకాల వసతులు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. జాతర స్పెషల్ ఆఫీసర్లు జాతర జరిగే నాలుగు రోజులు అందుబాటులో ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు. పోలీస్ అధికారులు పటిష్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని అన్నారు. అందరూ సమన్వయంతో పని చేసి జాతరలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆర్డీవో డిఎస్ వెంకన్న, ఎసిపి భీమ్ శర్మ, చల్లా సుధీర్ రెడ్డి, తోట వెంకన్న, జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, పంచాయతీ రాజ్, విద్యుత్, రూరల్ వాటర్ సప్లై, ఎండోమెంట్, రెవిన్యూ, పోలీస్ శాఖల అధికారులు, జాతర కమిటీల చైర్మన్లు, డైరెక్టర్లు, సర్పంచులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లిలో కరాటే విన్యాసాల జోరు




**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):**శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి నారాయణ స్కూల్ సమీపంలో ఉన్న చిల్డ్రన్ పార్క్ లో ఎల్.బి.కె (ాదీఖ) కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థుల కరాటే ప్రదర్శనలు చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అకాడమీ ప్రతినిధి రవీందర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ఆత్మరక్షణ నైపుణ్యాలను ప్రదర్శించి అందరినీ అబ్బురపరిచారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రతి విద్యార్థి, ముఖ్యంగా బాలికలు ఆత్మరక్షణ విద్యలను నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఆయన రోడ్డు భద్రత (=శ్రీుం ఝుటవ్ఎ) పై అవగాహన కల్పిస్తూ, వాహనాలు నడిపేటప్పుడు నిబంధనలు పాటించాలని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు వివరించారు.అధ్యాత్మిక ధర్మ ప్రచారంలో భాగంగా గాయత్రి ప్రసంగిస్తూ విద్యార్థులకు చిన్నతనం నుండే ధర్మం పట్ల, నైతిక విలువల పట్ల అవగాహన ఉండాలని కోరారు. సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమం చివరలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థుల విన్యాసాలతో కాలనీ ప్రాంతం సందడిగా మారింది. ఈ వేడుకలో మాజీ సొసైటీ చైర్మన్ శశిధర్ రెడ్డి, చైతన్య కాలేజ్ కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి, ఎస్ఐలు శ్రీశైలం, బేతప్ప, అకాడమీ నిర్వాహకులు, వివిధ కాలనీల వాసులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన బి ఆర్ ఎస్ వి మండల

# అధ్యక్షుడు బాలకృష్ణ...



మన సాక్షి గొంతుక ప్రతినిదిబచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం, లక్ష్మాపూర్ గ్రామంలో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని బచ్చన్నపేట మండల బిఆర్ ఎస్ వి మండల అధ్యక్షులు చింతపండు బాలకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. పోచన్నపేట గ్రామంలో పార్టీ పరిస్థితి కార్యకర్తల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మొదటి నుండి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలుగా పనిచేసిన అందరికీ గుర్తింపు ఉంటుందని, గ్రూపు రాజకీయాలకు చోటు లేకుండా, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు. కార్యకర్తల, నాయకుల సమన్వయం కోసం ఒకరోజు పోచ్చన్నపేట గ్రామానికి రావడం జరుగుతుందని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోడిగం చంద్ర రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కానుగంటి బాలచందర్, కల్లూరి అనిల్ రెడ్డి, వేముల సాగర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారిపై చర్యలు తప్పవు...



మన సాక్షి గొంతుక ప్రతినిదిబచ్చన్నపేట మండలంపార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని అని బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు ఎండి ఫిరోజ్ అన్నారు. గత సర్పంచి ఎన్నికలలో మండలంలో పలు గ్రామాలలో కొంతమంది బిఆర్ఎస్ పార్టీ ముసుగులో వేరే పార్టీలకు సంబంధించిన సర్పంచ్, వార్డు అభ్యర్థులకు మద్దతిస్తూ కొంతమంది సర్పంచులు ఓడి పోవటానికి కారణం అయ్యి, మెజారిటీ తగ్గడానికి కూడా కారణమై,పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటున్నామని హెచ్చరించారు.బిఆర్ఎస్ పార్టీ లో కుతంత్ర రాజకీయం నడవదని అలాంటివారికి పార్టీలో స్థానం లేదని, మండలంలో సర్పంచ్ అభ్యర్థులు, వార్డు మెంబర్ అభ్యర్థుల ఓటమికి కారణమైన వారి వివరాలు సేకరించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.